R.No.M.3152 Estd. 1930

జమీన్ రైతు

సంపుటం 15 సంచిక 33 | శుక్రవారం 18—8—44 నెల్లూరు. | వెల 0—1—6.

—శ్రీ కస్తూరిదేవి గరల్సు హైస్కూలు—

15—8—44 హాస్టలు ప్రారంభము.

నెల్లూరులో శ్రీ కస్తూరిదేవి గరల్సు హైస్కూలు హాస్టలు గత 15 తేదినుండి ప్రారంభమైనది. బాలికలు క్రొత్తగా చేరదలచుకొను విద్యార్థినులుకూడ చేరవచ్చును. శుచి, శుభ్రము, ఆరోగ్యము బలకరము అయిన ఆహారము ఇవ్వబడును. హాస్టలునియమాలు, వసతులనుగూర్చి వివరాలు తెలుసుకోగోరువారు విద్యాలయంవారికి వ్రాసిగాని, స్వయముగా విద్యాలయానికివచ్చి విచారించిగాని తెలుసుకో వచ్చును.

ప్రైమరీ తరగతి శిక్షణ:

పై హైస్కూలునందు విద్యాబోధనము నాలుగవ తరగతినుండి చెప్పబడుచున్నది. ప్రైమరీ శిక్షణపొంది 4, 5 తరగతులలో చేరదలచు బాలికలుకూడ, బాలికలు ప్రైవేటు ట్యూషనులో శిక్షణపొంది చేరుటకు వసతి భోజన సౌకర్యాలు (బోర్డింగు, లాడ్జింగు) ఏర్పాటుచేయబడును. హాస్టలు నియమాలు అట్టివారికిగూడ వర్తించును. అట్టి బాలికలు ఉపాధ్యాయులను మాత్రమువారి సొంత ఏర్పాట్లు చేసుకోవలసియుంటుంది. అట్లు ప్రైవేటుచెప్పే అయ్యవార్లు బయటనుండివచ్చి చెప్పుటకు అవకాశమిస్తాము.

—ప్రెసిడెంటు.

హిట్లర్ పతన మాసన్నమైంది

యీనాడు నాల్గురంగాలలో యుద్ధం చేయవలసి వచ్చింది

మిత్రసేనలు ఉత్తర ఫ్రాన్సులో - నార్మండీలో తీవ్రంగా పోరాడుతున్నాయి. అమెరికను సైన్యాలు ఫ్రాన్సు ప్రధాననగరం ప్యారిస్ మీదకు యుత్తిపోతున్నాయి. ప్యారిస్ నగర పరిసరాలకే అమెరికను సైన్యం వచ్చిచేరిందనేవార్త యింకా రూఢిపడని మాట వాస్తవమే అయినా, ఫ్రాన్సులో జర్మన్ పరాజయం దగ్గరపడ్డదనటానికి యీ వార్తంప్నీ చిహ్నాలే.

ఫ్రాన్సులోనే రెండు రంగాలు

ఇది యిట్లావుండే, దక్షిణ ఫ్రాంసులో ప్రముఖ ఫ్రెంచి రేవుపట్టణం టులానుకు తూర్పుగా 26 మైళ్ల దూరంలోవున్న దారమ్స్ వద్ద అమెరికను, ఫ్రెంచి, బ్రిటిష్ సైన్యాలు 15 తేది వుదయాన విశేషంగా దిగాయి. ఫ్రాన్సు దక్షిణ కోస్తాలోని కేన్సుకు ఆగ్నేయంగానూ మిత్ర సేనలు విశేషంగా దిగినాయి. నీస్, మార్సెయిల్సుల మధ్యప్రాంతంలో మిత్ర సేనలు కాలూని నాయని తెలిసింది.

స్వతంత్ర ఫ్రెంచిసేనలు ఇచే ప్రప్రధంగా తమ మాతృదేశ దాస్యవిముక్తికి పెట్టిపెట్టిన బయలు దేరటం. దక్షిణ ఫ్రాంసురంగంలో మిత్రసేనలకు జర్మను ప్రతిఘటన అంతగాలేదు. జర్మను విమానాలు ఒక రోజల్లా ఆ రంగంలో కనిపించనేలేదట. దీన్నిబట్టిచూస్తే, జర్మనులు దక్షిణ ఫ్రాన్సులో ఢిలాసాగావున్నారని వూహించవచ్చు. ఆ ఢిలాసా ఆసరాటకే యిపుడు మిత్రసేనలు దిగి ముందుకు సాగిపోతున్నాయి.

మరొక స్టాలిన్‌గ్రాడ్

ఉత్తర ఫ్రాన్సులో - నార్మండీలో, 'ఫలాయి-అర్జెంటాన్'ల మధ్యవున్న 12 మైళ్ల ప్రదేశంలో జర్మను సేనలు నిలవబడివున్నాయి. ఈ ప్రదేశానికి రెండువైపులనుంచి మిత్రసైన్యాలు విజృంభించి పురోగమిస్తున్నా, జర్మన్ సప్తమసైన్యం వెనుకడుగు వేయటంలేదు. అక్కడే నిర్చి పోరాడాలనే దృఢసంకల్పంతో జర్మనులు వున్నారన్నమాట. అంటే నార్మండీలో మరొక స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం చవిచూడాలనే కుతూహలంతో జర్మనులు వున్నారన్నమాట.

దక్షిణ ఫ్రాంసులోనుంచి, ఉత్తర ఫ్రాన్సులోనుంచి మిత్ర సైన్యాలు ప్యారిస్‌ను ప్రధానలక్ష్యంగా పెట్టుకొని నగరాన్ని చేజిక్కించుకోవచ్చు. ప్యారిస్ నగర పతనం జర్మను సైనిక శక్తికేగాక, నైతిక శక్తికిగూడ పరాభవకరమగుననుట చెప్ప నందేహములేదు.

నార్మండీలో ఒక్కచోట మాత్రం స్టాలిన్‌గ్రాడును చవిచూచి ప్యారిస్ పతనానంతరం దర్జాగా మాగినోలైను, సీగ్‌ఫ్రెడ్‌లైను (జర్మనీ ఫ్రాంసు సరిహద్దులలోని రెండు రక్షణశ్రేణులు)లలోకి దూరి జర్మనీనిమాత్రం రక్షించుకొనుటకు హిట్లరు పూనుకోవచ్చు.

కానీ యిదంతా జరిగేలోగా, మిగత రెండురంగాలలో యుద్ధం యేరీతి పరిణమించునో—

తూర్పురంగంలో రష్యాసైన్యాలు తూర్పుప్రష్యా సరిహద్దుకు అత్యంతసమీపంగావున్నవి. సోవియట్ [illegible]లు, బరదనుగూడ లెక్కచేయకుండా పశ్చి[illegible] ప్రష్యాసరిహద్దువైపుకు సాగిపోతున్నాయి. సోవియట్ విమానాలు తూర్పుప్రష్యాలోని జర్మనురక్షణలను ధ్వంసంచేయసాగినాయి. యీ సోవియట్ పురోగమనంవల్ల సీమెల్ శ్రేణికి ఎగువ దిగువ భాగములలో, కొన్నివారాలుగా తీవ్రంగా పోరాడిన జర్మను సైన్యాలకు ప్రమాదం హెచ్చింది.

దక్షిణముగా సోవియట్ సేనలు పోలెండులో సాండోమిరెజ్‌వద్ద విస్టూలానది దాటి, క్రాకో పట్టణంవైపుకు పోతున్నాయి. బాల్టిక్ రంగంలో చిక్కుకొనిపోయివున్న సైన్యాలను వుపసంహరించు కోటానికి జర్మన్ సేనాని నావల సహాయాన్ని కోరినాడని సోవియట్ నౌకాపత్రిక వ్రాసింది.

దీన్నిబట్టి అటు ఫ్రాన్సులో ప్యారిస్ పతనమయ్యేలోగా రష్యా సేనలు జర్మనీ రాజ్య సరిహద్దులోకి దూరగలవని తలంచవచ్చు. ఇక ఇటలీలో పోరాటం యధాతథంగా మిత్రులకు అనుకూలంగానే సాగిపోతున్నది.

పంచరంగములు

ఈ విధంగా జర్మను సైన్యాలు నాల్గురంగాలలో యీనాడు యుద్ధం చేయవలసివచ్చింది. ఇక ఇంటిలో పోరు పల్లారకపోగా నుగ్రరూపందాల్చవచ్చు. యుగోస్లేవియా టిటో సేనలు తీవ్రంగా విజృంభించాయి. ఆక్రమిత రాజ్యాలలో అలజడి ప్రారంభమౌతున్నది. నాల్గురంగాలకుతోడు, 'ఇంటిలోపోరు' అనబడు అయిదవ రంగంగూడ ఒక రూపందాల్చే రోజు ఆసన్నమైందన్నమాట. అందువల్లనే కొందరు మరీ ఆశాజనకంగా జర్మనీ పతనం మూడు నెలల్లో జరగవచ్చు అంటున్నారు. కానీ మిత్రసర్వసేనాని జనరల్ ఐసెన్ హోవరు అంతమకరంగా మాట్లాడ వలసినే, యిప్పట్లో యుద్ధం ముగియదనీ తెల్పారు.

జపాను స్థితి.

జర్మనిస్థితి యిలావుండే, దాని తమ్ముడు జపాను స్థితి యేమంత బాగాలేదు. అస్సాం-బర్మా సరిహద్దులో, ఇంఫాల్ - టిడ్డిమ్‌రోడ్డు మీదుగా మిత్రులు 14 వ సైనికదళం బర్మా సరిహద్దు దరికి చేరింది. జపానువారి ప్రతిఘటన చెప్పుకోదగినంతగా లేదు. మిత్ర పురోగమనానికి ఆటంకంగా రోడ్లమీద చెట్లు కొట్టివెయ్యటం, మందుగుండు నాటటం తప్ప జపాను ప్రతిఘటనలేదు. నదులు వరదలలోవుంది. వంతెనలుగూడ పోర్లిపోయినా, 14 వ సైన్యం కాబా లోయలోని జపాను వెనుక దళాలను నెట్టివేసి ముందుకుపోయింది. మోగాంగునుంచి, మిచినాలనుంచి దక్షిణదిశకు మిత్రవాది సాగిన పరితంగా

(కొంవ 8 పేజీ)

లోకాభిరామాయణం

—చుండి జగన్నాధం.—

'రాచబిడ్డడు దేహమంతా ఆభరణాలతో అలంకరించుకుంటాడు. మేలైన చక్కటి దుస్తులు ధరిస్తాడు. దుమ్ములో, మట్టిలోపొర్లాడితే వస్త్రం మలినం అవుతుందేమోనని భయపడతాడు. సంఘానికి దూరమైపోతాడు.

'పరమేశ్వరా! ఆ రాజభోగం నాకువద్దు. లోకంలోని నిరుపేదలతో, నిర్భాగ్యులతో నాకు సన్నిహితత్వం చేకూర్చు!' గీతాంజలి.

కనకనే ఈ మహనీయుడు స్వదేశంలోనే కాక సత్యప్రపంచాని కంతకూ పూజ్యాడాయెను.

టాగూర్ మహాకవి. కవి సార్వభౌముడని జగద్విఖ్యాతిగాంచి, నోబెల్ ప్రయిజ్ పొందగల్గెను. "గాంచం గద్ద చెనేటి కీర్తి కవిపే గాదుండినం ఖయ్యమా!" అని కవికోకిల ఓమార్ ఖయ్యామును కీర్తించినారు, నిజమే. 'కవిగాని వాని వ్రాత' ఒకలెక్కలోనిది కాదంటారు సుమతి. కవిలోని ఈ అనన్య సామాన్యత్వమేమిటిది?

కవి ద్రష్ట, శిల్పి. ఏజాతివారైనా తమ మనలను బాగరుకునేటప్పుడు రాజకీయవేత్తలను గురించి చెప్పుకోరు తమ జీవగర్రైన ఉద్భవించిన మహాకవులను, విజ్ఞానులను, మహర్షులను పేర్కొంటారు. జాతికి చరిత్రలో స్థానంకల్పించగలవాడు కవి. స్వదేశాభిమానాన్ని రేకెత్తించి, దేశచరిత్రలో నూతనాధ్యాయాలను రచియించ గలిగినవాడు కవి.

'ఏదేశమేగినా ఎందుకాలిడినా' తనతల్లి భూమి భారతిని టాగూర్ మరువలేదు. విశ్వమానవ సౌభ్రాతృత్వం ఆయన ఆదర్శం. స్వదేశాభ్యుదయం ద్వారా విశ్వమానవ కల్యాణాన్ని పెంపుచేయవలెనని ఆయన సంకల్పం.

కవి సార్వభౌముడు దేశభక్తి తప్పడమి. పరమేశ్వరప్రార్థనచేయుచీ, సాంఘికనాటకం వ్రాయుచీ, ఉపన్యాసం ఇవ్వచీ. మిత్రులకు లేఖలు వ్రాయచీ దేశదాస్య విముక్తికై ఆయన తపించిపోయేవాడు.

1919 లో విదేశాలనుండి వ్రాసిన ఒకలేఖలో టాగూర్ అన్నాడు: 'ఈ మాంటెగ్‌ఫర్డ్ రాజకీయాలు నాకు 'గిట్టవు' స్వదేశంలో దళమెల్లాన అడుగుపెట్టి, రౌలట్ శాసనానికి నిరసనసూచకంగా సర్ బిరుదాన్ని గవర్నమెంట్ మొహాన విసిరిపారేశాడు. కడకు ఇక క్షణంలో ఊపిరిపోతుందనే టప్పుడుకూడా 'కుక్కకాటుకు చెప్పుదెబ్బ'గా రాత్‌బోన్ కన్య ప్రలాపానికి సమాధానం చెప్పకవుండలేక పోయినాడు.

• • •

జార్జి బెర్నార్డ్‌షావలెనే టాగూర్ మహాకవి లోకానికి జ్ఞానభిక్ష పెట్టారు. కాని, బెర్నార్డ్‌షా అన్నట్లు, వారు చెప్పిందొకటి, లోకం చేసిందొకటి ఐపోయింది.

మనదేశంలోగల వివిధ విజ్ఞానపుంజములను ఒకచో చేర్చడానికై మొదట టాగూర్ సంకల్పించారు. యూరప్‌వెళ్లే సరికి (గత యుద్ధానంతరం) అక్కడి విజ్ఞుల సంఘములు, ప్రజాసముదాయం ఆయన సందేశం విని హర్షపులకిత గాత్రులయ్యేసరికి, టాగూర్ మస్తిష్కంలోని 'భారత విజ్ఞాన కేంద్రం' విశ్వవిజ్ఞానమూర్తిగా రూపొందినది. విశ్వభారతి స్థాపనకు అదే మూలం.

ఆండ్రూస్, పియర్సన్ ఆంగ్లేయులు శిష్యులు, సహచరులు ఐనారు. చైనా గృహ "సిర్మాణానికి చైనా విజ్ఞులు తోడ్పడిరి. హెచ్. జి. వెల్సుమతం "ప్రపంచ మానవం" World Mind ధోరణిలో ఈ పీఠంలో విజ్ఞాన బోధసాగింది. టాగూర్ దిగంతకీర్తి విశ్రాంతుడాయెను.

ప్రపంచపు పోకడమాత్రం ఆటే మార్పుచెందలేదు. దాని ఉద్ధిమత్తే గద్దితిన్నది. మారణహోమంలో మానవకోటి బుగ్గిఐపోతున్నది. బుద్ధిలేని మూక తనకు భారం మాత్రమేనని సంకల్పించి, ధరిత్రిమాతయే ఈ 'యజ్ఞాన్ని' కల్పనచేసిందా? అని పిస్తున్నది.

• • •

టాగోర్ ఆత్మాభిమాని. నేడు దేశానికి అత్యంతంగా అవసరమైనదికూడా ఆత్మాభిమానమే. పిన్నలు, పెద్దలు అనేకులు నేడు దీనిని కుంటువడ చేయడం శోచనీయం. అపరబుద్ధులు, దేశద్రోహపు తలంపులు మెండైనవి. మహాకవి సమాధిలో ప్రార్థిస్తున్నారేమో, "మహాప్రభో, ఈ విశ్వాసఘాతకుల నుండి నాదేశాన్ని రక్షించు! నవ జీవన రవదారి! నిద్రిత భారత జాగే!"

• • •

'సార్, రూర్, రైన్‌లాండ్ మాకేవుండాలి. లేకుంటే ఫ్రెంచి భద్రతకు ప్రమాదం వస్తుంది!' అని అప్పుడే డీగాల్‌కమిటీ ఆలాపన ఆరంభించింది. మూడవ మహాసంగ్రామానికి ఇదే రాచబాట, సందేహంలేదు.

ఫ్రాన్సు ఒకప్పుడు లోకానికి జ్ఞానోపదేశం చేసింది. ప్రపంచంలోని విప్లవతత్త్వాలన్నింటికీ మాతృభూమిగా ఆరాధ్యమైనది. జర్మనీలోవలెనే, ఇక్కడా క్రమేణా, ప్రభుత్వం రూపొందిన మిలిటరీ తత్వమైపోగా, కథ అడ్డం తిరిగింది. కాంతిమిక్కుటమైనది. దురాశ దుఃఖంచేటని ఇంకా ఫ్రెంచివారు గ్రహించలేకున్నారే?

• • •

రాజాజీ తిరుక్కున్నారు. చిన్నా రాగం ప్రతిమించే సరికి, ఠకీమని బ్రేక్ వేశారు. వేట్ల పోయేటప్పుడు ముందుకుసు వేసేవారు తన కాళ్లమీద తను నిలవాలె గదా! అది దాతగానవుడు అవశక్తంగానేవుంది పోరాదా!

ఆగస్టు 19 న ఏమవుతుందో చూదాం!

కస్తూరిదేవివిద్యాలయ ప్లాట్లు యాలం:

ప్రస్తుతం నిలుపబడినది.

కారణాంతరాలవలన పై ప్లాట్లయాలం 20—8—44 తేది నిలుపబడినది. తిరుగా తేది ప్రకటింపబడును.

రేబాల దశరథరామ రెడ్డి,
కార్యదర్శి.

జమీన్ రైతు, 8 పేజీలు *

వచ్చేవారంనుంచి జమీన్‌రైతు 8 పేజీలు ప్రకటించబడును. కాని చందాల్లో మార్పులేదు.

—మేనేజర్.

పెండ్లి కట్నాలు రు 20 లు

సైదాపురం శ్రీ గునుపాటి గోపాలకృష్ణయ్యశెట్టి గారికిని, సూళూరుపేట బొడ్డు వెంకటసుబ్బయ్యశెట్టి గారి కుమార్తె చి॥సౌ॥ అంజమ్మగారికిని 6 తేది సైదాపురంలో జరిగిన వివాహ మహోత్సవ సందర్భమున కానుకగా నిచ్చినది రు. 10 లు.

*

వత్తెనపల్లి తాలూకా గార్లపాడు గ్రామమున తిరమలరెడ్డి పెద్దిరెడ్డిగారి సోదరుడు, శ్రీ అచ్చిరెడ్డిగారికి, ఎరువ రామిరెడ్డిగారి ప్రథమ పుత్రిక చి॥ సౌ॥ లక్ష్మమ్మను యిచ్చి జరిపిన వివాహ మహోత్సవ సందర్భమున వరుడొసంగిన కానుక రు. 10 లు.

* * *

పై విధముగ వివాహ శుభ సమయమున జమీన్ రైతుకు విరాళము లొసంగి సాయపడిన దాతలకు కృతజ్ఞతానేక వందనములు.

—జ. రై. పత్రికాధికారి

జమీన్ రైతు

18—8—44

గాంధీ - జిన్నా సమావేశం

హిందూ-ముస్లిం సమస్యాపరిష్కారముకు త్వరలో బొంబాయిలో జరుగనున్న గాంధీ-జిన్నా సమావేశం ఫలప్రదంగావాలని దేశమంతటితోపాటు మేము ఆశించుచున్నాము.

సమావేశసామనస్యాన్ని భగ్నపరచవలదని జనాబ్ జిన్నాచేసిన విజ్ఞప్తి సమంజసం. అయినా, 'జిన్నావాణి' లేక 'లీగ్‌వాణి' అన బడు 'డాన్' పత్రిక పాకిస్థాన విషయమై, ముందుగా చర్చ ప్రారంభించినందున, అది జిన్నా కోరిన సామనస్యానికి భగ్నకారణమైనందున డాన్‌పత్రిక ప్రచారము నెదుర్కొనుట తప్పనిసరియౌతున్నది.

హిందూ - ముస్లిం సమస్యా పరిష్కారముకంటూయావద్భారతప్రాతినిధ్యతవున్నప్పటికీ సరకుచేయక, తనపేరు ప్రతిష్ఠలు మంటగలయునను జంకు, గొంకు అయినలేకుండ, కాంగ్రెసునుండి పైదొలగిపోయి, రెండు సంవత్సరాలుగా పాకిస్థాన అనుకూల ప్రచారం సాగించిన శ్రీయుత సి. రాజగోపాలాచారిగారికి గూడా యీ డాన్‌పత్రిక సంపాదకీయం దిమ్మతిరిగించిందంటే యిక యితరులు దానివిషయమై యెట్లు తలంచుతారు అనునది ప్రశ్నార్థకమే.

కాంగ్రెసు సాంప్రదాయాలకు, సూత్రాలకు, తీర్మానాలకు భిన్నంగా, రాజాజీ పాకిస్థాన పాటకు పంతబలుకుచుండ, కమ్యూనిస్టులు తాళముచేయుచుండ, జనాబ్ జిన్నాగారి పాకిస్థాన నృత్యం రెండుసంవత్సరాలుగా మరింత రక్తికట్టి, పాకిస్థాన పెంకితనం మిన్నుముట్టింది. కావునే కాంగ్రెసు ఆశయాలకు తన సూత్రాలు, బోధలకుగూడ భిన్నమైన ప్పటికీ, నూత్నపరిస్థితి కనుగుణ్యముగ రాజాజీ సూచనలను వాస్తవికవాది, గాంధీజీ బలపరచవలసి వచ్చింది.

1942 నాటి పరిస్థితు లీనాడులేవు గాన కాంగ్రెసుచేతగూడ అనుచనల నంగీకరింపచేయగలనను విశ్వాసంతోనే గాంధీజీ వాటికి అంగీకరించి యుంటాడు.

దీనికి ప్రతిష్టంభనా పరిష్కారానికి గూడ తోడయింది.

కానీ లీగ్ మరొక మెట్టు యెక్కిందనడానికి లీగ్‌వాణి యనదగు డాన్ సంపాదకీయమే నిదర్శనం.

1940 లో లాహోర్‌లో లీగుచేసిన పాకిస్థాన తీర్మానానుసారం రాజాజీ సూచనలు చేస్తే, వాటిని సుహృద్భావంతో గైకొనక, "స్వయం సమృద్ధమైన పాకిస్థాన" కావాలి అంటూ, మహమ్మదీయులధికసంఖ్యాకులుగ లేని ప్రాంతాలనుగూడ పాకిస్థాన రాజ్యంలో కలపాలను ఆందోళనప్రారంభించింది. ఇదియే మహమ్మదీయులకు ఆప్తుడనిపించుకున్న రాజాజీకిగూడ కోపకారణమైంది. మహమ్మదీయాధికసంఖ్యాకముగుజిల్లాలు స్వయంపోషకం గాకపోతే, పాకిస్థాన్నే వదులుకోండిగానీ, దురాక్రమణతో తులదూగు అన్యాక్రమణ తగదని మందలించాడు.

డాన్‌సంపాదకీయాన్నిబట్టిచూడ లీగ్‌మహమ్మదీయులు మెజారిటీగల జిల్లాలనేగాక, ఇతరజిల్లాలనుగూడ "స్వయంసమృద్ధం"అను మిషతో ఏకంగా కలపాలనికోరబోతున్నదని వూహించవచ్చు.

యూరప్‌లో హిట్లర్‌గూడ యిదే విధంగా 1934 నుంచి దేశదేశాల దురాక్రమణకు పూనుకున్నాడు. ఇటీవల లాహోరు మహమ్మదీయ ప్రొఫెసరు జిన్నా దురాక్రమణకాంక్షను బహిర్గతపరచాడుగూడ.

కావున స్వయం సమృద్ధమను మిషతో, మహమ్మదీయులు మెజారిటీలేని జిల్లాలను పాకిస్థానలో జేర్చుటకేమాత్రము అంగీకరింపతగనివిషయం.

రాజాజీ సూచనలను 'త్రోసివేయలేదు'అని జిన్నా అంటూ, మరొకవంక వాటిని విమర్శించుతున్నాడు. రేపటి గాంధీజీ-జిన్నా సమావేశం ఫలితంగా, జిన్నా అనుమానాలుతొలగి, "స్వతంత్రభారత్"లో, ప్రజానిర్ణయానుసారం యిరుపక్షములకు అంగీకారమై, శాశ్వత హిందూ-ముస్లిం సఖ్యతకు, క్షేమానికి, రేపటి సమావేశము పునాదియగుగాక యని ఆశించుచున్నాము,

---

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ఏ. ఆర్. కాలేజి

ప్రిన్సిపాల్ యింకారాలేదు. రేపో మాపో రావచ్చు. కె. సుబ్రహ్మణ్యం గారినిగూడ రామకృష్ణ మిషనువారు యీ పనికి వదల నిష్టపడనందున ఆయనరారు. హిందీ బోధకుడుగూడ రాలేదు.

* *

కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. 4 స్థానాలకు 6 గురు పోటీచేసారు. నాజోక్యం ప్రకారం 4 గురు గెల్చి ఇద్దరు ఓడారు.

గెల్చినవారు	ఓట్లు
1. ఎ. వి. సుబ్బారెడ్డిగారు	651
2. సుంకు వెంగన్నగారు	633
3. వంగల్లు కోదండరామరెడ్డిగారు	622
4. ఆల్లారెడ్డి శంకరరెడ్డిగారు	609
ఓడినవారు	
5. కా. రా. నాతంగారు	247
6. పి. వి. సుబ్బారెడ్డిగారు	40

అసలు ఓటర్లంతా 962 మంది, ఇందులో ఓటు చేసినవారు 855 గురు. ఓటుచేయనివారు 107 మంది మాత్రం.

ఎన్నికలలో మొదటి నల్గురు గెలిచారు. ఓడిన వారిద్దరు వేరు వేరు కోర్టులోవేసిన దావాలు విల్వలో కున్నవి.

రాజాగారికి మాహిత వేమిటంటే దళితు, సమస్తలు, విస్పాపకులయిన వ్యక్తులను నామినేట్ చేయమనీ, అప్పే కో ఆప్షన్‌లోగూడా సహాయపడమని మా యభిమతం.

* * *

కస్తూరీదేవి హైస్కూలు

మద్రాసులో మన నెల్లూరువాసి, కె. యస్. కేసరి (కేసరి కుటీరాధిపతి)గారు ఒక బాలికా హైస్కూలు స్థాపించారు. భగీరథ ప్రయత్నంచేసి ప్రభుత్వామంని సంపాదించారు. ఆస్కూలులో 1, 2, ఫారాలుచదువు 12 మంది బీదబాలికలకు ఉచితవేతనము, పుస్తకాలు యిచ్చారు. మరిన్నీ కేసరిగారు అక్కడ చదివే బాలికల కందరికి మధ్యాహ్నం పూట ఉచిత భోజనపు ఏర్పాట్లుగూడా జేస్తున్నారు.

నెల్లూరుజిల్లాలో ఎందరో కెల్లమున్నగు జాతుల్లో వదాన్యశేఖరులున్నారు. మన కస్తూరీదేవి బాలికా హైస్కూలులోగూడా అట్టి ఉచితభోజన ఏర్పాట్లు మున్నగువాటికి అహమహమని ముందుకొచ్చి తమ ధనానికి సార్థకత కలిగింపుకొంటారని మా ఆశయం. దాతకు ఉత్తమ పాత్రదానకరణం పూర్వజన్మ సుకృతంగదా! దాతలారా ముందుకు రండి!

అధికారవర్గం

జిల్లాజడ్జి జార్జిసన్‌గారు తిరుచునాపల్లికి ట్రాన్సుఫరుకాబడి వారిస్థానే యం. యే. అజీం సాహెబ్ గారు 14 తేది చార్జి తీసుకొనిరి.

జార్జిసన్‌గారు మంచివారు. న్యాయాన్వేషణాభిలాషులు. కాని సివిల్ కేసులు రిపోర్టింగులేగాని ఎన్నాళ్లకు తెగవు. అయితే 4 సం॥లుగా అనవసర జోక్యాలులేకుండా నిష్పాక్షికంగా పాలించినందుకు ధన్యవాదాలు.

అవీ-ఇవీ

గండవరపు హనుమారెడ్డి కేసు 23 తేదికి వాయిదా.

* * *

బుచ్చి కాని స్టేబిలు బాష్టిమ్ క్రైస్తవుడు రూత్ అనే వ్యక్తిభార్య చనిపోయింది. నెల్లూరుల్లో, పాష్టరువద్దకువెళ్లి అంత్యక్రియల తతంగం జరిగించమని అడిగితే-నీవు గుడికిరావు చందా యివ్వవు, కావున మేము రాము పొమ్మన్నారట. తర్వాత రోమన్‌కేతలిక్కు మతస్థులొచ్చి పౌరోహిత్యం నడిపారట. చూచారా! క్రైస్తవమతం ఎంత పలచనై వరిడమిస్తున్నదో!

* * *

ఆంధ్ర సెనెట్‌కు పొణకా గోవిందరెడ్డిగారు పోటీలేకుండానే ఎన్నుకోబడ్డారు.

హెడ్‌మాష్టర్ల తరపున నిల్చిన కనువర్తి సుబ్రహ్మణ్యంగారు కొద్ది తేడాతో ఓడిపోయి, యలమంచిలి బోర్డు హైస్కూలు హెడ్‌మాష్టరు నారాయణరావుగారు, బందరు హిందూ కాలేజి హైస్కూలు హెడ్‌మాష్టరు వి. రామయ్యగారు గెల్చారు.

* * *

రవీంద్రుని వర్ధంతి 7 తేది, ఘనప్రదంగా జరిగింది.

* * *

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ తాతా సుబ్బరాయశాస్త్రులవారు 4 తేది పరమపదించిరి. వారి సానుభూతిసభ 17 తేది నెల్లూర్లో చతుశ్శాస్త్రపారంగతులు శ్రీమాన్ రంగరామానుజాచార్యుల వారి అధ్యక్షత క్రింద జరిగింది.

* * *

మద్రాసు ప్రభుత్వ అడ్వైజరు హూడ్‌దొరగారు 17 సా॥ టవున్‌హాలు సభలో ధనాన్ని మిగులబెట్టు కోవడానికి దిపెన్సు సేవింగ్సుకాండ్లు కొనుటమంచిదని సలహా యిచ్చిరి. మన కష్టకాలకరవుమగూర్చి మాత్రం ఏమీ ప్రస్తావనచేయకున్నారు కొందరు రాజభక్తుల ప్రేక్షకులు.

* * *

హిందూ మహాసభవారి పాకిస్థాన వ్యతిరేకదినం శ్రీవారి ఆధ్వర్యాన 4 తేది జరిగింది. అన్నదాత వారు, మాంత్రికచక్రవర్తిగారలు తమ వాదాన్ని సకారణంగా బలపరుస్తూ బల్లగుద్ది వాదించిరి.

* * *

కవికోకిల దువ్వూరు రామిరెడ్డిగారికి 13 తేది గుంటూరువారు సన్మానము జరిపిరి. పింగళి, విశ్వనాథులు మాట్లాడిరి.

*

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యసంఘానికి రామానాయుడు తీరిక లేనికారణంచేత రాజీనామాయిచ్చారు. మునుకూరు సుందరరామిరెడ్డి బి. ఏ. గారిని కార్యవర్గ సభ్యులుగా తెనాలిలో 14 తి జరిగిన కమిటీ మీటింగులో కో ఆప్టు చేసికొనిరి.

* * *

కస్తూరిదేవి విద్యాలయకమిటీవారు టీచర్లకు రు 10 లు వంతున డియర్‌నెస్ అలవెన్సు శాంక్షన్‌చేసిరి.

* * *

నెల్లూరు బజారుధరలు.

మొలగొలుకులు	పుట్టి 1-కి	148	0	0
కేసర్లు		115	0	0
రాగులు		175	0	0
జొన్నలు		200	0	0
సజ్జలు		215	0	0
పెసలు	తూము 1-కి	25	8	0
చింతపండు	వీశె 1-కి	0	10	0
మిర్చి	..	1	4	0
బంగారు (మద్రాసు)	సవర 1-కి	52—2—0		
వెండి ..	తులం 1-కి	1—6—0		

జమీన్ రైతు మీటింగు.

బాలిరెడ్డిపాలెమున - 20—8—44.

జమీన్‌రైతు కార్యవర్గ సమావేశము 19 తేది సాయంత్రమున్నూ, 20 తేది ఉదయమున్నూ బాలిరెడ్డిపాలెమున జరుగును.

20-8-44 ఉదయం 10 గంటలకు బాలిరెడ్డిపాలెం తాలూకా జమీన్‌రైతు మహాసభయున్నూ జరుగును. సభలో శ్రీ మహానందచౌదరిగారు మరి కొందరు పెద్దలు మాట్లాడెదరు.

కావున తాలూకారైతులెల్లరును విచ్చేయప్రార్థన.

మన్నూరు సుబ్బరామరెడ్డి,

కన్వీనరు.

ఆదివెలమ సంఘం-నెల్లూరు

సైసంఘ కార్యవర్గసమావేశం యీనెల 10 తేది రాపూరులో జరిగినది. మరుమీటింగు వచ్చేనెల 8 తేదికి వేసుకున్నారు.

పెళ్లికట్నాలు.

శ్రీ ముక్కపు కాలకృష్ణయ్య (గూడూరు) గారికిని సుదర్శనమ్మగారికిని 6 తేదిన జరిగిన వివాహమును పురస్కరించుకొని పైసంఘమునకు రు10-0-0 కానుకయున్నూ, శ్రీ పార్లపల్లె వెంకటరమణయ్య (పార్లపల్లె) గారికిని యశోదాదేవిగారికిని 5 తేదిన జరిగిన వివాహసందర్భమున సంఘానికి రు 5-0-0 కట్నమున్ను కృపతో దయచేసిరి.

పై సంఘాభివృద్ధిని కాంక్షిస్తూ శుభసమయముల పురస్కరించుకొని కట్నరూపములుగా విరాళము లివ్వడం యిచ్ఛేప్రథమము. ముందుగుండేని మిగతా వారికి ఆదర్శప్రాయులయిన పై యిరువురికు మా కృతజ్ఞత.

వధూవరులకు శుభాశీస్సులు.

— కార్యదర్శి.

కర్నూలుజిల్లా రైతుసంఘం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘానికి (రిజిష్టర్డు) అనుబంధంగావుండే, కర్నూలుజిల్లా రైతుసంఘము పునరుద్ధరింపబడింది. ఈ సంఘానికి శ్రీ జి. రామిరెడ్డిగారు అధ్యక్షులు, ఈడుల బలరామిరెడ్డిగారు ప్రధాన కార్యదర్శి, యం. కొండారెడ్డి సహాయకార్యదర్శి

"గురిగింజ నలుపు గురిగింజకు తెలియదు"

పతిత ప్రజలు - 11
ఆచార్య రంగాగారి ఆంగ్లగ్రంధమునకు కె. యల్. సింహా అనుసరణ.

"స్వపరిపాలనకు ఒక దేశం అర్హతగల్గివుందా?" అనునది నిర్ణయించటములో ఆ దేశప్రజల శక్తి, విద్యాగంధం, దూరదృష్టి, ఆత్మవిశ్వాసముగల నాయకుల ధైర్యసాహసములు. సాంఘిక బాధ్యతల నిర్వర్తించగల శక్తిసంపన్నత ఆదేశప్రజలలో వున్నాయా, లేవా అను విషయములనే కొంమానముగా తీసుకోవాలి. ఈ అన్ని విషయాలలోనూ నీగ్రోలు, రెడ్ ఇండియన్సు, మలయావారు, అసామ్‌వారు, ఐరోపీయులతో తులతూగుతారు. కొన్ని విషయాంలో ఐరోపీయులకన్న అగ్రతాంబూలమే యీ పతిత ప్రజలకు లభించుతుందిగూడ. ఒకవేళ యీ విషయాలలో, యెందునైనా వెనుకబడివున్నారు అంటే—అదివారి తిరుగులేని తత్వంలేని క్రమశిక్షణయే కారణం. అదీగాక వారిపై పెత్తందారులు నియంతలవలె దౌష్టమార్గగాములు గావునగూడ వారిలో పేరైన ఒక విషయంలో తగినంత అభివృద్ధి కన్పడకపోవచ్చు. అంతేగానీ వాటిచేతగాని దేఖ్యాలని అనజాలము. క్రమశిక్షణ విషయంలో, యీ పతిత ప్రజలంతటా, నవనాగరీక ప్రపంచంలో అత్యున్నతమైన క్రమశిక్షణ అమలులోవుందనబడే జర్మనీ, జపానులతో తులతూగుతారు. అయినప్పటికీ, యీ పతిత ప్రజలను మాత్రము అనాగరీకులని అమెరికా బ్రిటిష్ స్వాములు అంటూంటారు వేరొకవంక జర్మనీ, జపానుల క్రమశిక్షణ విధానమును పొగుడుతూనే. ఇది వర్ణాహంధావమా ? లేక పతిత ప్రజలపై సామ్రాజ్యవాదుల వైషమ్య చిహ్నమా ?

పతితప్రజలు ఒంటినిండా గుడ్డకట్టరని, 'మడుగు' అనేదివారిలో మధ్యమని అంటారు; హేళనచేస్తారు. కానీ యీ హేళన సమంజసమా ? నవనాగరీకులని విర్రవీగే పాశ్చాత్యులు సినిమాల్లో, నాటకాలలో "నగ్నదృశ్యాలు, నగ్నతాండవములు" ప్రవేశపెట్టారు. కామాంధకారోన్మాదులై సముద్రపు టొడ్డున విశ్రాంత ప్రదేశాలలోను, ఒంటినిండా గుడ్డకట్టుకొనియే పాశ్చాత్యులు తిరుగుతున్నారా ? ఇంగ్లండ్ లోనూ, అమెరికాలోనూ యీనాడు "నగ్నారాధన"యే అవతరించిందే ! నగ్నోపాసకుల సొరవితు లేనే ! ఆరోగ్యదాయకమంటూ "నగ్న సమాజాలు" నానాటికీ పెరిగిపోతుండెనే ! "గురిగింజ నలుపు" సామెతగా వుంటుంది పాశ్చాత్యుల హేళనచేయటం. అవకాశాలువుండి, అండే-ఆర్థికవసతులుంటే, కమ్మని దుస్తులు ధరించటంచేతగాదా యీరంగు జాతులకు ? నవీన ఫ్యాషన్ల సృష్టివిషయంలో పాశ్చాత్యులకెందునా రంగుజాతులు తీసిపోరని నీగ్రోలు ఏంకాటాయించి మరీ రుజువుచేశారు.

ఇక పతితప్రజల ఆచారాల విషయంలో "మానవుం వేటాడే జాతియనీ, మూఢనమ్మకాల మనుష్యులనీ, భయానకమగు చిత్రవధల సల్పేవారనీ, రతిసౌఖ్య రహితులనీ, మోటునరవ గాంఢ్రనీ......." ఇలా ఏమేమో హేళనచేస్తారు. కాని యిలా ఎగతాళి చేస్తున్న తమలోనే యింకా పాదరీలు, డబ్బు తీసుకొని స్వర్గానికి, ఏసుక్రీస్తువద్దకు వెళ్లటానికి—అంటే పాపవిముక్తికి టిక్కెట్లు యివ్వటం పోయిందా అనే విషయం ఆలోచించుకోండి. తమలోని కల్మషం పోని ఇలాంటి ప్రబుద్ధులు పతితప్రజల లోపాలేమిటా అని వెదకటానికైనా అర్హతవుందా ?

పరిపూర్ణ సౌఖ్యకరమైన జీవితం గడపాలంటే, పతితప్రజలు మెన్నోమార్గాల అభివృద్ధి చెందాలనే విషయం నిజమే. అయితే అంతమాత్రానవారు స్వతంత్రులు కాగూడదా ? ముందు స్వతంత్రులై, తమ స్వేచ్ఛామార్గాన అభివృద్ధి కాంక్షలో నాగరీకులై, తమ ఆచారసాంప్రదాయాల కనుగుణ్యంగా పరిపూర్ణ సుఖమయప్రపంచములో బ్రదుకగూడదా ? పతితప్రజలలో యింకా ముఠాపెత్తందారుల దౌష్ట్యాలు, నియంతాధికారం, అంతం కాలేదంటే దానికి [illegible] సామ్రాజ్యవాదులే దూషి[illegible] చేయాలనే మాకే తెలుసుండా సరియైన మార్గాన. పతితప్రజలను నడపలేదనే అనాలి.

ఆఫ్రికా, ఇండియాలలో వాస్తవానికి యీ ముఠా పెత్తందారులను లాలించి, ప్రోత్సహించింది బ్రిటిష్ సామ్రాజ్యవాదులే. తమ ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ బయలుదేరిన ఆఫ్రికా, ఇండియా, జాతీయ విప్లవాలను అణచివేసి, తమ అధికారాన్ని చిరస్థాయిచేసుకోవాలనే స్వార్థచింతతో, ముఠాపెత్తందారులను అందజేసుకొని వారి దౌష్ట్యాలను ప్రోత్సహించారు.

ఈనాడు పతితప్రజలు పారిశ్రామిక యంత్రయుగమ సేవగించుకుంటున్నారంటే కారణం లేకపోలేదు. తమ చేతులలో కష్టించి వుత్పత్తిచేసే వస్తు సముదాయాన్ని పెత్తందారులగు సామ్రాజ్యవాదుల కప్పగించుకోవలసిన దుర్గతిపట్టిందాయె. ఇక అట్టితరి పారిశ్రామిక యంత్రయుగములోకి తొరబడితే, అత్యధికంగా వస్తూత్పత్తి జరిపి, యెవరికో అప్పగించుకోవటమే గదా ! దానివల్ల పతితప్రజలకు చేకూరే లాభం తక్కువ అను దృష్టిలోనే యంత్రయుగమ సేవగించుకుంటున్నారు. అంతేగాని సంపూర్ణంగా పారిశ్రామిక యంత్రయుగముకు విముఖులుగారు. స్వతంత్రులై, తమశ్రమ ఫలితాన్నంతా తామే అనుభవించగలనాడు పారిశ్రామిక యంత్రయుగము నాహ్వానించకపోరు.

మద్రాసులో తెలుగువారికి వసతి గృహమవసరం

—బత్తిన రామకృష్ణారెడ్డి,
అల్లూరు.

ఆంధ్రదేశమునుండి మద్రాసుకు చికిత్సకొరకు పోవువారికి తగిన వసతిగృహము మద్రాసునందు లేకపోవుట చాలాలోటుగావున్నది. దూరప్రదేశమునుండి బాధనడుచూ రైలుప్రయాణంవలనడప్పి మద్రాసుకు వచ్చిచేరిన రోగులకు చికిత్సకుముందు కొన్ని మంటలైననూ విశ్రాంతి అవసరము. అంటురోగులు కాని వారినికూడా మద్రాసునందు సత్రములలోనికిగాని హోటలులోనికిగాని రానివ్వుటలేదు. డాక్టర్ల సలహా పొంది హాస్పిటల్‌లో చేరుటకుగాని ప్రత్యేకముగా వసతులు ఏర్పరచుకొనుటకుగాని, కొన్ని మంటలు పట్టుచుండెడిది. ప్రస్తుతం కొన్నిదినములు పట్టుచున్నది. ఈమధ్యకాలములో రోగులకు నిలుచుటకు నీడలేక అనేక బాధలువడుచున్నారు. రోగులను ఆహ్వానించి తగిన డాక్టర్లవద్దకు తీసుకొనిపోయి పరీక్షచేయించి ఏ రోగికి యెటుల చికిత్స చేయించవలయునో ఏ హాస్పిటలులో చేర్పించవలయునో తదితర సహాయము జేయుటకు నాకు తెలిసినంతవరకు అపద్బాంధవుడైన శ్రీయుత వాకాటి వీరరాఘవరెడ్డిగారు గలరు. వీరు నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం వాస్తవ్యులు. సుమారు 58 సంవత్సరములు వయస్సుగలిగి ఇప్పటికి దాదాపు ముప్పయిఅయిదు సంవత్సరములనుండి మద్రాసునందు నివాసమేర్పరచుకొని తన సర్వస్వమును మానవసేవకై వినియోగించుచుచూ అహోరాత్రము మద్రాసునకు చికిత్స కొరకైవచ్చు తెలుగువారికి సహాయపడుచూ పవిత్రమైన జీవితమును గడుపుచున్నారు. అనేకమంది పేదవారును, భాగ్యవంతులునూ అగు రోగులు శ్రీ రెడ్డిగారి సహాయమును అనుదినమునూ పొందుచు దినదినమునూ రోగుల కష్టములను చూచు శ్రీ రెడ్డిగారికి వసతిగృహము లేకదానిని నెలకొల్పు సంకల్పము ఎందువల్లనో గలుగలేదు. ఆంధ్రదేశమునందు అనేకమంది మహాదాతలునూ ఉదార హృదయులునూ అగు జమీందార్లు, న్యాయవాదులు బ్రాహ్మణోత్తములు, రెడ్డిప్రముఖులు, కమ్మవారు, క్షత్రియులు, నాయుళ్లు తదితర మహనీయులుగలరు. శ్రీ రెడ్డిగారు ఈ కార్యమునకు బూనుకొనిన వారిని ప్రోత్సహించి కార్యసాఫల్యముచేయువారు అనేకులుందురు.

రోగులపాలిటి కల్పవృక్షమనదగు శ్రీ వీరరాఘవరెడ్డిగారు మద్రాసునందు రోగులకు నొకవసతిగృహమును నెలకొల్పి చరితార్థులగుదురని నమ్ముచున్నాను. ఆంధ్ర మహాశయులందరునూ శ్రీ రెడ్డిగారిని ప్రోత్సహించి సహాయపడి ఈ సత్కార్యమును నెరవేర్చి పుణ్యముగట్టుకొనెదరని ప్రార్థించుచున్నాను.

టెక్కలిలో విశాఖ జిల్లా క్షుదార్తుల మహాసభ.

అత్యంత జయప్రదంగా జరిగింది.

విశాఖజిల్లా రైతునాయకులు శ్రీ రొక్కం రామమూర్తి దొరగారు జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొర్ల హరికృష్ణచౌదరిగారు సహాయ కార్యదర్శి శ్రీ బెండి అప్పలసూరిగారు టెక్కలిలో జిల్లా క్షుదార్తులకు సభ అర్జంటు చేసారు. శ్రీ పురుషులు ఒక వేయిమంది సభకు వచ్చారు. శ్రీకాకుళం సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం నాయుడుగారి అధ్యక్షతను సభ జయప్రదముగ జరిగినది. వివిధ తాలూకాలనుండి అన్నివర్గాలకు చెందిన నాయకులు సభలో పాల్గొన్నారు.

శ్రీకాకుళం గాలివాన నివారణ కమిటీ కార్యదర్శి శ్రీ బచ్చవల్లి నాగేశ్వరశాస్త్రిగారు మాట్లాడుతూ యీ సభ ఏ రాజకీయ పార్టీకిగాని సంబంధించి యుండలేదనియూ అన్నిపక్షాలవారు కలిసి క్షామ నివారణ కొరకూ ఏకోన్ముఖముగా పని చే యా ల ని యూ కోరారు. తరువాత తుపాను బాధిత ప్రాంతాల్లో జరిగిన నష్టాలగూర్చి మాట్లాడుతూ మొత్తం పైని శ్రీకాకుళం డివిజను అంతయూ పంట నష్టానికి గురియైనదనియూ అన్యప్రాంతాలనుండి యీజిల్లాకు విరివిగా ఆహార ధాన్యాలు సప్లయిచేయవలసిన అవసరాన్ని నిరూపించారు. తరువాత శ్రీకాకుళం డివిజను వ్యవసాయ పరపతి సంఘ కార్యదర్శి శ్రీ దొంతు అప్పారావుగారు, యీ డివిజను గంజాంజిల్లా నుండి వేరుచేయబడినందున పంటగల ప్రాంతాలన్నియు ఒరిస్సా రాష్ట్రము చేరినవనియు, మిగతా తాలూకాలు గాలివానవల్లన కొన్ని, సకాలం వర్షాలు లేక కొన్ని, జమీందారీ నీటి మరమ్మతులేక కొన్ని ప్రాంతాలు పంటనష్టానికి గురియైనవని చెప్పారు. తరువాత వ్యవసాయ పరపతి సంఘం కేవలం రైతు అభ్యుదయానికి పాటుపడుతుంది కాబట్టి సంఘంలో రైతులందరూ చేరే ఆవశ్యకతను విశదీకరించారు.

విశాఖజిల్లా యుద్ధకమిటీ నాయకులు శ్రీకాకుళం సుప్రసిద్ధ న్యాయవాదులు శ్రీ చెంద్రా ప్రగడ సూర్యారావుగారు అధికాహారోత్పత్తిని హెచ్చరిస్తూ ధాన్యానికితోడు ఆరటి కొబ్బెరమున్నగు బలము చేకూర్చే ఆహారాన్ని అలవాటు చేసుకోవలసినదిగా చెప్పారు. విశాఖజిల్లా రైతునాయకులు శ్రీ రొక్కం రామమూర్తి దొరగారు వివిధప్రాంతాల్లో రైతులు ఆహారంకొరకు పడుచున్న బాధలగూర్చి, రైతుల పస్తులగూర్చియు, కలరా, అంటువ్యాధుల గూర్చియు, హృదయ విదారకంగా మాట్లాడుతూ శ్రీకాకుళం సబ్‌కలెక్టరుగారిచే తయారుచేయబడిన రేషన్‌స్కీము క్షుదార్తులక్షామ్యం నివారించ జాలదనియు అందు పెద్దవారికి 10 తులములున్ను 11-5 మధ్య వయసుగలవారికి 5 తులములున్ను, 5 ఏండ్లు లంతరు తక్కువ వయసుగలవారికిన్ని రైతు అనేవారికి రేషన్ సప్లయిలేదనిన్ని గలదు. కాలమహిమ ఎండలో వానలో పలుకష్టాలకులోనై అలాలగోపాలం పొలములో కష్టించి ప్రపంచాన్ని పోషించే రైతు నేడు అన్నానికై ఆక్రందన చేస్తుంటే అనలే లేరంటున్నారు అధికారులు. ప్రతిపల్లెలోను రైతుకు చౌక డిపోలుద్వారా సరిపోయిన ఆహారధాన్యాలు సప్లయిచేయని యెడల పొలములో పనిచేయ జాలడు, అందువల్ల వచ్చేపిదాది ఇంతకన్న ద్విగుణీకృతంగా క్షామానికి గురికావలసివచ్చును. రైతుబాగుండే రాజ్యం బాగుండుననే సూత్రాన్ని గుర్తెరుగవలసినదని చెబుతూముగించిరి.

అధ్యక్షోపన్యాసంలో మహాసభలోచేసిన తీర్మానాలగూర్చి విపులంగా మాట్లాడుతూ మహాసభవారిచే క్షామనివారణగూర్చి ఎన్నుకోబడిన 30 మందిగల కమిటీకార్యక్రమంలో అందరూ తోడ్పడాలని అధ్యక్షులవారు కోరుతుముగించిరి. తరువాత అధ్యక్షులవారికి అభివందనాలు మహాసభ తరుపున శ్రీ ప్రధా రామకృష్ణమ్మగారు తెలిపిన పిదపసభ అర్జంటుచేసినవారికి సభవారి తరుపున శ్రీ చెంద్రా ప్రగడ సూర్యారావుగారు అభివందనాలతో సభ ముగిసినది.

—జి. వి.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. 67 of 1944.

కేతిరెడ్డి నారపరెడ్డి .... వాది
1 సీలం సుబ్బారెడ్డి వగైరా .... ప్రతివాదులు

4 పమిడిమర్రి వెంకులక్ష్మమ్మకు కుమ్మర కొండూరు గ్రామంలోని వాదితాలూకు చెర్వుతొట్టు చెర్వు కట్ట వగైరాలలోకి 1 to 3 ప్రతివాద్లు ప్రవేశించకుండానున్ను ముమ్మచెట్లను కొట్టకుండానున్ను పుంతులాగున ఇంజంక్షన్ వగైరా పరిహారములకు దావా వేసివున్నందున నోటీసునిమిత్తం 29-8-44 దికి వాయిదా వేయబడివున్నది. వాయిదారోజు వుదయం 10 గం॥లకు వకీలు ద్వారాగాని స్వయముగాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమందు విమర్శించి తీర్మానించబడునని తెలుసుకొనేది.

కావలి, 20-7-44. } పసుమర్తి సత్యనారాయణ, బి. ఏ. బి. ఎల్. వాది వకీలు.

కావలి డి. ము. కోర్టులో

అసలు 83/1944.

వాది: కేతిరెడ్డి రామిరెడ్డి
ప్రతివాద్లు: కాటం వెంకటరెడ్డి

సాకిన్ బుక్కాపురం, ఆత్మకూరు తాలూకా.

యీ నెంబరున వాది ప్రతివాదిమీద ప్రాంశరినోటునుబట్టి దావా తెచ్చియున్నారు. నోటీసునకుగాను 9-9-44 తేదికి వాయిదా నిర్ణయించబడియున్నది. యిందున గురించి ఆక్షేపణలున్నయెడల వాయిదా రోజు పగలు 10 గంటలకు యీ కోర్టుకు హాజరై తెల్పుకోవలసినది. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును. యం. వెంకటనారాయణయ్య, వాదివకీలు.

కావలి డి. ము. కోర్టులో.

స్మాలు 102/1944.

వాది: బొడెపూడి చిన జాపనయ్య
ప్రతివాద్లు: 1. రాయ మునెయ్య
2. రాయ నర్సయ్య
3. రాయ వీరయ్య

సాకిన్. కుమందానసత్రం.

యీ నెంబరున వాది ప్రాంశరినోటునుబట్టి ప్రతివాద్లు మీద దావా తెచ్చియున్నారు. తిరిగి నోటీసునకుగాను తే 11-9-1944 దికి వాయిదా వేయబడియున్నది. యిందున గురించి ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు పగలు 10 గంటలకు యీ కోర్టుకు హాజరై తెల్పుకోవలసినది. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును. యం. వెంకటనారాయణయ్య, వాదివకీలు.

టైపు రైటింగు మిషను.

మంచిస్థితిలోయుండు రెమింగుటన్ టైపు రైటరు విక్రయమునకు సిద్ధముగా యున్నది.

వలయువారు వివరములకు

అన్నంరాజు శ్రీరాములు.
ముస్మాన్‌సాహెబుపేట, నెల్లూరు.

మధుర స్మృతి: ★

నారపరెడ్డి రామిరెడ్డి.

★

౧

ఎప్పుడు నవ్వులే వలపులే పులకించిన
స్వర్గసీమలో
చవ్వని జీవితంబు గనజాలక మర్త్యులు దారలో
సుఖం
బొప్పుగ నందుదుందురని యూహలరెక్కలు
విప్పి వచ్చినా
తిప్పరమిూ వసించుటకు ఇయ్యది మీ స్మృతి
జ్ఞప్తియున్న దే.

౨

ప్రాణమే వీణయైపోవ పదిలపరచి
గానమే జీవితంబుగ గడిపికొనుచు
తారకల కాంతి కిరణాలదారులంబె
తిరుగు గంధర్వులనుచు మీకెరుకగలదె.

౩

సుందరస్వర్ణదీప్తివిమలకోలం వెల్గెటి
సైకతస్థలిపై
నందన వాటికా కుసుమదివ్యపరిమళ
ధారవాయువుల్
విందొనరింపగా ప్రణయపీనసుమీటుచు
నాదబ్రహ్మముకా
బొందు వుపాసనావధుల మోహమొదాహమె
జ్ఞప్తియున్న దే.

౪

వెన్నెలచల్వ యెందరసువేరిమి రెంటి
కతీతమై యెదో
వన్నెలకాంతియొక్కటి ప్రభాతమొ సంధ్యయొ
తెల్పరాని అ
సన్నవి కాంతిలో పరవశంబగు కాంతియె
తన్ను గాంచగా
అన్నులమిన్న యూర్వశి సదా నటియించుట
జ్ఞప్తియున్న దే.

౫

అందరు నా వినోదములహాయిని
గాంచుచునుండ వారిలో
కొందరు కొండదేదిగిరి కోమల
మూర్తుల మర్త్యభూమికిన్
గుందు ఘుటింప వెర్రియగు కోర్కె బ
లేచగ పిచ్చినాయనల్
కొందరపాటుతో దిగిరి రోయద
పంక్తుల నీలిబాటలన్.

(సశేషం)

గుంటూరు తాలూకా రైతు సంఘం

గుంటూరు తాలూకా రైతుసంఘ కార్యవర్గం తాడికొండలో, వాశిరెడ్డి వెంకయ్యగారి అధ్యక్షతన సమావేశమై, గాంధీజీ, రాజాజీల సూచనల బలపరుస్తూ తీర్మానించినమీదట తాలూకాలో 5 వేల మంది సభ్యుల చేర్పించుటకు, 5 వేల రూపాయిలు సంఘనిధి వసూలుచేయుటకు తీర్మానించుకున్నారు.

"రైతుల పట్టా భూముల కొన్నింటిని వ్యవసాయ కాలేజివారు కలుపుకోదలచారని తెలుస్తున్నది. భూమి కలుపుకోవాల్సిన అవసరమే గనకవుంటే, అట్లు కలుపుకోబడిన భూములకు బదులు దగ్గరలోనే, అనువుగున్న భూములను ప్రభుత్వం రైతులకు ఇవ్వాల"ని కోరిరి.

—ఓ. వి.

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బారినుండి మిమ్ముల విముక్తుల జేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) పంతపేట - నెల్లూరు.

కావలి డి. ము. కోర్టులో

అసలు నెం. 31/1944.

వాది: నర్రా కోటయ్య

ప్రతివాదులు: 1. కోవూరు నారాయణరావు
2. కోవూరు సుబ్బరామయ్య
3. బొయిరం కోటమ్మ

యీ నెంబరున వాది షెడ్యూలులో వివరించిన స్థాను దాఖలా A.B.C.D.E.F.G. మార్కు-స్థలమును ప్రతివాద్లు స్వాధీనం తప్పించి వాది స్వాధీనంపొందుటకు దావా తెచ్చియున్నారు. యీనెంబరు 2వ ప్రతివాదికి దావా నోటీసునిమిత్తం 4—9—44 తేదికి వాయిదా వేయబడియున్నది. గనుక యిందు విషయమై 2వ ప్రతివాదికిగల ఆక్షేపణలు ఆరోజు పగలు 11 గంటలకు కోర్టులో హాజరై తెల్పుకోవలెను. లేనియెడల యకప్సార్టీగా తీర్మానించబడును.

సిద్ధాంతి వెంకటసుబ్బయ్య.
వాది ప్లీడరు.

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. No. 736/43.

వాద్లు: శ్రీ వేణుగోపాల దేవస్థానం ట్రస్టీలు మజ్జిగ శీతారామరెడ్డివగైరా.

ప్రతివాద్లు: బంగారు సుబ్బరామరెడ్డి.

యీనెంబరున వాది తాలూకు షెడ్యూలు దాఖలా భూముల స్వాధీనమునకు ప్రతివాదులమీద దావావేసినందుకు సదరు దావాలో 1వ ప్రతివాదియగు బంగారు సుబ్బరామిరెడ్డికి యెన్నిపర్యాయములు దావా నోటీసులు పోయినను జారికా సందువయిస్తీహారు మూలకమున జారి కాగలందులకుగాను 24—8—44 తేదికి వాయిదావేసియున్నారు. గాన సదరు వాయిదా మేరకు 1వ ప్రతివాది ఆక్షేపణలు తెలుపుకొననియెడల పరోక్షములో తీర్మానించబడునని యింతమూలమున తెలుపడమైనది.

అల్. దశరధరామరెడ్డి,
వాది వకీలు.

ఇండియన్ బెల్లోనా

(రిజిష్టర్డు)

ఇండియన్ బెల్లోనా హిందూదేశపు శస్త్రవంశములగు మూలికలచే చేయబడిన అద్భుత గుణముగల పలాస్త్రీ.

ఉపయోగములు.

కీళ్ళనొప్పులు, వరిబీజము, బూటీలు, అండవాతములు, రాచపుండ్లు, అర్ధశిర, పడిసె గడ్డలు మొదలగు అన్నిరకముల గడ్డలు, కొరుకు, మేహవ్రణములు, గవద బిళ్ళలు, పయిరకముల సెగ్గలు, గండమాల, కర్పాబే, ఏనుగకాలు, కాల్పులు, బెణుకులు, శరీరమునందేభాగమునసైన వాపు, రక్తము గడ్డకట్టుట, కుక్క, ఎలుక, మొదలగు జంతు వుంకాట్లకు, ఇనుము, గాజువాట్లచే కలిగిన గాయములకు ఉపయోగించును. వాడువిధము మందుతోవుండును. మూలికా ప్రయోగముచే తయారుచేయబడిన లోహ, పాషాణ, భస్మ సింధూరములు మా వద్ద దొరకును. మా క్యాటలాగు చూడుడు.

సిద్ధా ఫార్మసీ - తెనాలి.

నాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ : : నెల్లూరు

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుఇస్తే వెంటనేచేసి ఇవ్వబడును.

మనవి

కాగితము వగయిరాలకున్నూ కొన్ని వస్తువులకున్నూ ధరలు విపరీతముగ పెరిగిపోవుటచే మా గ్రంథములకున్నూ కొన్ని మందులకున్నూ 1—8—44 తేది నుండియు ధరలను తప్పక అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

ఇట్లు,
డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమంద్రి. (M.S.M.Ry.)

నవ యౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. డబ్బా రు. 1-0-0.
మదనమంజరిఫార్మసీ, చైనాబజారు, మదరాసు
నెల్లూరు: ఆర్యాఫార్మసీ, ట్రంకురోడ్డు.
శ్రీమవరము: మానేపల్లి నాగేశ్వరరావు అండ్ కో.,

★ కృష్ణా అండ్ కో ★

బుక్ సెల్లర్సు etc., ట్రంకురోడ్డు,
(పార్కు-ప్రక్కన) నెల్లూరు.
మావద్ద, కాలేజీ, హైస్కూలు, మిడిలిస్కూలు అన్నిబోర్డుస్కూళ్ల టెక్సు పుస్తకాలు. నోటు బుక్కులు. స్టేషనరీ సామానులు. రోజు అవసరాలు అన్నిరకాలుగూడ చౌక ధరకు దొరకును.

ట్రంకుపెట్టెలు చీరలకు ప్రాతినిధ్యం.
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు. : : నెల్లూరు.

2 రూ. పెట్టుబడితో 625 రూ. సంపాదించండి.

★

మీరు యెక్కడున్నా యేమిచేస్తున్నా పరవాలేదు. విద్యార్థియేగాని, ఆఫీసరేగాని, వ్యాపారులేగాని, స్త్రీలేగాని, పురుషులేగాని, చిన్నలేగాని, పెద్దలేగాని,—కోరికవుంటే పై మొత్తం సంపాదించుకోవచ్చు. ఎందరో సంపాదించుకున్నారు. మీరెందుకు సంపాదించగూడదు?

వివరాలకు, రెండణాలటిక్కెట్లతో, యీ చిరునామాకు వ్రాయండి.

దీ మ్యూచ్యువల్ మనీ సర్క్యులేషన్ సొసయిటీ.
2 వెస్టుకాట్ రోడ్డు
రాయపేట : : మదరాసు.

దుర్గా అకోటా ప్రశ్నలు

6 ప్రశ్నలువ్రాసి స్టాంపు కవరులో పంపిన దేవి మహిమచే ఫలితములువ్రాసి మీ సీళ్ళ కవరు సహా పంపుటకు రూ. 1—12—0.
సం॥ర ఫలితం నెలలవారి రు. 2—0—0.

హనుమాన్ యంత్రము.

ఇది ధరించిన అపాయములనుండి కాపాడబడుదురు, సర్వకార్యసిద్ధియుగల్గును. సంతానవంతులగుదురు, వశీకరణము వ్యవహారములయందు జయము; దీర్ఘవ్యాధులు నివారించును. రూ. 10—0—0.

మేనేజరు:—
మల్లాప్రగడ రామారావు.
తెనాలి.

నోటీస్.

యున్వోపతిక్ పండిత
— — డాక్టర్ పి. వి. యస్. రావు,
(దీర్ఘరోగ చికిత్సానిపుణులు)
రంగనాయకులపేట, 411 గోపురంవీధి, నెల్లూరు
స్త్రీ - పురుషుల సమస్త కఠిన, దీర్ఘ వ్యాధులను పూచీమీద బాగుచేయుచున్నారు.

ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)

గోసాయి చిట్కా

ఎంత మొండివ్యాధికి అయినాసరే 6 రోజులు మొదలు 7 రోజులమందు చాలును. కీళ్ళనొప్పులు, కొరుకు, పవాయి, పుండ్లు, యోనిపుట్ల, లింగపుట్ల, అంగిల్లోపుండ్లు, ముక్కుచెర్చి, స్త్రీల ముట్టుకట్టు, గనోరియా సంబంధమైన కడుపునొప్పులు, మేహవ్రణములు పోవలెను దివ్యమయిన ఔషధం.
1 రూ. 6 పొట్లాలు, పోస్టుఖర్చులు వేరు.
నందం కేశవులు,
చిన్నబజారు, నెల్లూరు.

మెషినరీ

మాకంపెనిలో వర్లమిషనుకు కావలసిన అన్నివిధములయిన హార్డువేరు సామానులు, బెల్టులు, వాటరు పంపులు, పంపులు, పంపుఫిటింగు సామానులు, క్రొత్తవి, పాతవి, సరసమయిన ధరలకు విక్రయించబడును. సెకండుహ్యాండు ఆయిల్ యింజనులు కూడా సప్లయి చేయబడును.

యస్. వి. కృష్ణయ్య,
మిల్లుస్టోర్సు, హార్డువేరు మిషనరీ మర్చంటు.
ప్రిమియరు బ్యాంకు యెదుట - నెల్లూరు.

ఎల్లప్పుడు
సాకమ్మాస్ కాఫీ
వాడుడు
Agents: NARASIMHAM & Co, Trunk Road, NELLORE.

రిజిష్టర్డు
సుఖవిరేచన బిళ్ళలు
వాంతి వికారము లేకనే మలకోశమును శుభ్రపరచును. అజీర్ణము, కడుపులో నొప్పి, పేగులు అరచుట, మలబద్ధకము హరించి విరేచనము జారీచేయును. పత్యములేదు.
1, 2 బిళ్ళలు, పెద్దవారికి, ½. 1 చిన్నవారికి.
సిద్ధా ఫార్మసీ, తెనాలి.
ప్రొ॥ జి. వి. రావు. కంచెర్లపాలెం.

ముఖ్యవార్తలు

జనాబ్ జిన్నాకు జ్వరంతో మంచంమీద వున్నందున, డాక్టర్ల కోర్కె-ప్రకారం గాంధీ - జిన్నా సమావేశమును వాయిదావేస్తూ గాంధీకి తంతినంపాడు.

• • •

ఈ జూలై 15 నుంచి ప్రైస్రాయి - గాంధీల మధ్య వదిలిన వుత్తరప్రత్యుత్తరాలు నేడు ప్రకటించబడినాయి. వేవెల్ది పాతపాటే, మైనారిటిల రక్షణ చార్యత వుంటం, యుద్ధకాలంలో రాజ్యాంగ మార్పులు తగవు అంటాము, రిపెన్సు మిలిటరీ శాఖల విభజన శ్రేయోదాయకం కాదంటూను గాంధీజీ మాటనల తోసిపేశారు.

• • •

రైళ్లలో "త్రిశంఖు" యాత్రీకులు:

వి. వి. సి. ఐ రైల్వేలో కమ్మలు పట్టుకొని, తిగులారుతూ, ప్రయాణంచేస్తున్న "త్రిశంఖు" లనబడు రైల్వే ప్రయాణీకులను, పెట్టెలోని జనం రైలు పోతున్న సమయంలో, క్రిందకు వెట్టేశారు. పలితం ఇద్దరు మరణించారు, కొందరకు గాయాలు తగిలాయి; ఆ తోసినవారూ మానవులేనా?

• • •

ఇండియానుంచి "ఆరువు కవుడా" క్రిందపైనాకు 4000 మోటారు పైరులు పంపబడ్డాయి గతవారంలో. తనకుమాలిన ధర్మమన్నమాట.

• • •

మద్రాస్ లయోలా కాలేజి తెలుగు యూనియన్ అధ్వర్యాన పి. వి. రాజమన్నార్‌గారి అధ్యక్షతన జరిగినసభలో, ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులు శ్రీ చుండి జగన్నాధంగారు మాట్లాడుతూ "మద్రాసు విద్యాసంస్థలలో తెలుగు భాషద్వారా బోధన ప్రారంభించేవరకు తెలుగువారు నిద్రపోకుండా ఆందోళన చెయ్యాలని, దేశభాషలెల్ల నెన్న మాతృభాష అనుమాటను మరచిపోకుండా మాత్రం యితర భాషను విద్యార్థులు నేర్చుకోనగునని తెల్పిరి.

• • •

దక్షిణాఫ్రికాలో "క్విట్ ఇండియా" తీర్మానద్వితీయ వార్షికోత్సవం భారతీయులు, ప్రైవేయులు, ఆఫ్రికనులు ఆంతా కలసి జరిపారు. ఆఫ్రికన్ నాయకుడు పలలో మాట్లాడుతూ "భారతదేశముకే మా హృదయాన్ని అర్పిస్తాం." అని కవదంచేశారు.

• • •

మదరాసు రాష్ట్రంలోని అన్నిజిల్లాదోస్తులు కలసి ఒకసంఘమునుస్థాపించినవి. దీన్ని ప్రభుత్వం గూడా గుర్తించింది. దీనికి కే. వీరారామిరెడ్డిగారధ్యక్షులు. పొణకాగోవిందన్న ఉపాధ్యక్షులుగా నెన్నుకోబడిరి. ఇందులో ఆధ్యక్షుల ప్రయాణభత్యం 3 వేలకు, ఉపాధ్యక్షులభత్యం రు 12 వందలకు పెంచవలెననిరి. ఆధ్యక్షులకు పెట్రోలుకూడా 20 నుండి 40 గాలన్లవరకు పెంచవలెనని తీర్మానించిరి.

"తనకాయుష్యం, తనకారోగ్యం, తనకు ధనం, ఇతరులకు యిడం అన్నట్లున్నది వీరి చర్య. ఆధ్యక్షుల స్వప్రయోజనానికేనా యీ సంఘనిర్మాణం.

• • •

త్వరలోనే క్రొత్తరకం రు 10 ది నోట్లు వస్తవట. క్రొత్తక్రొత్త రకాలనోట్లను చూడగలిగిన భారతీయులు ఎంత ధన్యాత్ములండీ!

• • •

జంఖండీ సంస్థానంలో శాసనసభ్యులు బోసింకు బయలు తలపాగాలు పెట్టుకొని రావలెనని రాజా సాహెబ్ శాసించాడట! అందుకు విరసనగా 14 మంది సభకు హాజరుకాలేదు.

వెంకటగిరి సంస్థానంవారు తమ సంస్థానంలో జరిగే పెండ్లింద్లకు రాందే క్రమ పట్టుబడా లాంకోట్లు, వెంకటగిరి బరీ తలపాగాలతో రావలెనని వెనకటి హుకుమొకటి అమల్లోవుంది. జంఖండీ సంస్థానంవారు శాసనసభకు దుస్తులు నిర్ణయిస్తే మన వెంకటగిరివారు కొంత పెండ్లింద్లకుకూడా, న్యాయవాదులసంఘం దుస్తులవిషయందారంటే 'అతని కంపెనుడు అరంటమల్లన్న' అన్నట్లు వారంటే మువారే ఒక లకు ఎక్కువ గదివారన్నమాట. ఈ విషయంలో కాంగ్రెసు గవర్నమెంటువారి తీర్పే అదర్శప్రాయంగావుంది.

పెళ్లిళ్ల పురాణం

చిత్రగుప్తుడు

ఈ పెళ్లిళ్ళపురాణాన్నిగూర్చి కొందరికి రుచి లేదాయన్నట్లుంది. ఇది లోకసహజమే. మా అభిప్రాయమేమిటంటే సంఘంలోని దురాచారాల్ని తగ్గించాల్నని, సదాచారాలను పెంపొందించాల్నని. అంతేకాని జరిగే బారపాట్లను, తప్పులను ఆసేపించాలనికాదు. మేను సంపదృష్ట్యామాస్తామేకావ్యక్తి నిమిత్తమాత్రమే. కాబట్టి ఎవరేమనుకొన్నా అవకాశమున్నప్పుడు, వీలున్నప్పుడు మావురాణం సాగిస్తూనేవుంటాము. సలుసుదున్న తినిపేని మధువును గ్రహించండి. • • •

రెల్లిలో పెండ్లికట్నాలబాధ తగ్గలేదు. భరించగలిగిన కుటుంబాలవిషయం ఒకమాదిరికాని, భరించలేని కుటుంబాలబాధ వర్ణనాతీతము.

"వెలయాలి కూరు రద్దుఁడు
ఇలయేంక యాచకుండు ఏపురు ధరలో
కడాముడు లేములు దలవరు
వినీతముగ కీర్తికామ వినరావేమా!"

దీన్ని సార్థకపరుస్తున్నారన్నమాట.

నెల్లూరులో రేషనింగు అమల్లోవుంది. 30 భోజనాలకంటే అవకాశముండదు. అందువల్ల ఇక వేదుగోపాలస్వామి దేవళంకంటే పత్తివారిలోటే పెళ్లి మంటపంగామారవచ్చు. అక్కడరేషనింగుబాధలేదు.

4 తేదిన వేదుగోపాలస్వామి దేవళంలో జరిగిన దేహూరుడెల్లి వివాహానికి 2, 3 వేలమంది బంధుమిత్రాదులు వచ్చినా భోంచేసింది 30 మందేనన్న మాట. భోజనంఖర్చులు తగ్గించుకోదలచుకునేవారు నెల్లూరులో వివాహాలు జరుపుకోడం మంచిది.

మొన్న పెనుటోలు మబ్బయ్యయింట్లో ఉపనయనం దిన్నరుకు పెద్దలను ఆహ్వానిస్తూ మీమీ రేషన్ కార్డులతో దయచెయ్యమని ఆహ్వానంపాడు. కోమటి బిడ్డయుక్తి ప్రశంసనీయం. అది అందరికీ ఆచరణీయమే. • • •

గ్రిడ్డయాడు వల్లారు వెంకటసుబ్బారెడ్డిగారికుమారుని పెండ్లి సందర్భంలో పేదలకు అన్నదానం విరివిగా జరిగిందని వినుటకు సంతోషం. "వరకట్న దోష నివారణార్థం భూర్యన్నదానం చక్రుఃగా అన్న మాట. • • •

అల్లూరులో 10 తేదిన నూకలపాటి వెంకటపరిరెడ్డిగారింట వివాహం జరిగింది. మంచి జత-పెండ్లి కుమారుని తలగుడ్డ దొడ్లావారింటిని కూడా మరిపించింది. టవుకహాలు నిర్మాత రేబాల లచ్చారెడ్డిగారి తలగుడ్డను జ్ఞప్తికి తెచ్చింది. యువకుడి ఈ తలగుడ్డను చూస్తే అందవికారంగావుండే టోపి తలలకు బానికం కిట్టదనవచ్చును.

పెండ్లి మంటపం చాలా కుసద్దగా వుంది. విశాల ప్రదేశానికి అవకాశంలేదు. కావున ఈ పూరివారంతా భోజనాలకు పెండ్లింద్లకు. నమిష్టిన ఒక భవనం నిర్మిస్తే బాగుంటుందని మా సలహా. ఇది కార్పొరేషన్ కాదు. చాలాచోట్ల వైశ్యుల కళ్యాణ కూటాలని నిర్మిస్తున్నారుకూడా. ఇదే ముసాపర్లకు విడిది గృహంగా పాడులకు కళ్యాణమంటపంగానూ ఉపకరిస్తుంది. ఎవరైనా దాతలు సంకల్పిస్తే వారికి లెక్కలోనిదికాదు.

రెక్కల బాంబులు

గంటకు 7 వేల యింద్లవంతున రెక్కలదాంబుల వల్ల ధ్వంస మౌతున్నవని హోలిహాక్సు ప్రభువన్నాడు. క్రైస్తవ దేవుడా! నీవేమో మహా గొప్ప వాడవని మా ప్రభువులంటుంటారే! నీవుకూడా చేతకాని దద్దమ్మవేనా?

• • •

మన ప్రధానమంత్రి చెప్పిన లెక్కప్రకారం రెక్కలదాంబులవల్ల 8 లక్షల యింద్లు కూలిపోయినవని తెలుస్తున్నది. అంటే అయన చెప్పిన ప్రకారం ఒక్క బాంబు సుమారు 180 యింద్లను ధ్వంసం చేస్తున్నదన్నమాట!

ఓరి హిట్లరా! మానవుడా నివసించే ఇండ్లను, మానవులను ధ్వంసం చేసేదానికంటే మీ సామ్రాజ్యకాంక్షల్ని నిశంకజేసే బాంబులను తయారుచేస్తే ప్రపంచమంతా బాగుపడుతుంది కదా!

బొమ్ము రామలింగయ్యశెట్టి

ఆవుదూడ తప్పించుకొన్నది

కలిచేడు గ్రామంలో వాస్తుకుచేరు మైలు దగ్గర నుంచి నిఱువు కొమ్ములు కారెల అవు, గి. కి మాసా లవయస్సుగల పెయ్యదూడకోటి తప్పించుకొని పోయినది. పట్టుకొనివుంచే నాకు తెలుపగలార్థన.

బొమ్ము రామలింగయ్య
కలిచేడు, నైదవరం. P. O.

గుమాస్తా కావలెను.

ఇంగ్లీషు, తెలుగు, షార్టుహాండు, టైపురైటింగు, తెలిసిన గుమాస్తా కావలెను. ఆర్హతలతోటి, తాను ఏమి జీతం కోరుకొంటో తెలుపుతూ దరఖాస్తు పంపుకోవలెను.

కస్తూరిదేవి విద్యాలయకమిటి నెల్లూరు. } దేవాల దశరథరామిరెడ్డి కార్యదర్శి.

కావలి డి. ము. కోర్టులో

O. S. No. 130 of 1941
E. P. 16 of 1944

వాది: యేలూరు వుల్లారెడ్డి
ప్రతివాదులు: రాపూరు రామయ్య వగైరాలు.

1 వ ప్రతివాది రాయితు యాలం కావలసిన ఆయకం ఆస్తి వివరం తీక్రింద షెడ్యూళ్ళ దాఖలా స్థిరాస్తిని యాలం వేయుటకుగాను కోర్టు వారు తే 28-9-44 దికి వాయిదా వేసియున్నారు. ఆరోజు పాటదారులు యెవరయిన యున్నయెడల కోర్టుకు హాజరై పాట పెట్టుకొనవచ్చునని యిందుమూలకముగా తెలియపరుచుచున్నది.

షెడ్యూలు.

(1) నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా బుచ్చిరెడ్డిపాళెం పట్టు డిస్ట్రిక్టులో వేరిన యల్లాయపాళెంలో 1 వ ప్రతివాదికి హక్కు-అనుభవముగల నె 64 రు పట్టాదాఖలా కోరు మాగాణి సర్వె 79 A ఏ 1-14 ల్లలో వుత్తరం మిట్టవ్రవేశం య 0-32 ట్లు హద్దులు (తూ) యినుకొండ సోమయ్య మాగాణి, (ద) 2 వ అయిటంభూమి (ప) ఇనుకొండ సోమయ్యభూమి (ఉ) వంటకాల్వ యిందులోని య. 0-32 ట్లు సర్కారు పాట రు. 250-0-0.

(2) దిబ్బ గ్రామములో నె 64 రు పట్టాదాఖలా కోరు మాగాణి సర్వె నె 108 రు విస్తీర్ణం య. 0-50 ట్లు హద్దులు:- (తూ) (ప) యినుకొండ సోమయ్య భూమి. (ద) నెల్లూరు పట్టాభిరామిరెడ్డి భూమి. (ఉ) 1 వ అయిటంభూమి యిందులోని య 0-50 ట్లు క్రయం సర్కారుపాట రూ. 300-0-0.

కావలి 30-7-44 } ఉడారి రామయ్య బి.ఎ.బి.ఎల్. వాది వకీలు.

కావలి డి. ము. కోర్టులో

అసలు యిలాకా.

O.S. No. 78/38 I.A. No. 26/44

వాది: నెల్లూరు శేషారెడ్డి

ప్రతివాదులు: 1. అక్కా కోదండరామిరెడ్డి వగైరాలు.
4. యిందూరు కామేశ్వరమ్మ.

యీ నెంబరులో కవిల్ ప్రొ కోడ్ ఆర్డరు 17 రూలు 101, 102 నెక్షనుల ప్రకారము డిక్రీని సవరణ చేయించమని కోరి వాది యీ కోర్టులో పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషనులో ప్రతివాదులకు గల ఆక్షేపణలను 18-8-44 తేది పగలు 11 గంటలకు ప్రతివాదులు స్వయముగాగాని వకీలు ద్వారాగాని యీకోర్టుకు హాజరయి తెలుపుకోవలసినది. లేనియెడల కోర్టువారివల్ల మీ పరోక్షమందు పిటిషనును తీర్మానించబడును.

కావలి 16-8-44 } చేకూరి రంగయ్య బి.ఎ. వాది ప్లీడరు.

కావలి డి. ము. కోర్టులో

అసలు యిలాకా.

O.S. No. 78/38. I.A. No 27/44

వాది: నెల్లూరు శేషారెడ్డి.

ప్రతివాదులు: 1. అక్కా కోదండరామిరెడ్డి వగైరాలు.
4. యిందూరు కామేశ్వరమ్మ

యీ నెంబరున ప్రతివాది డిక్రీనిబట్టి వసూలుకు జరిగించి వసూలు డిక్రీ చేయించమని కోరి వాది యీ కోర్టులో పిటిషను దాఖలుచేసినందుకు సదరు పిటిషనులో ప్రతివాదులకుగల ఆక్షేపణలను స్వయముగాగాని వకీలుద్వారాగాని 18-8-44 తేదిన పగలు 11 గంటలకు యీ కోర్టుకు హాజరయి తెలుపుకోవలసినదని వుంది. లేనియెడల కోర్టువారివల్ల మీ పరోక్షమందు పిటిషను తీర్మానించబడును.

కావలి 16-8-44 } చేకూరి రంగయ్య బి.ఎ. వాది ప్లీడరు.

కావలి డి॥ము॥ కోర్టులో

O. S. 42/44

వాది: చిట్టేటి కొండయ్య
ప్రతివాదులు: ప్రోదుటూరు అంకయ్య వగైరా-
2. గొట్టిపాటి సుబ్బానాయుడిరి-

వాది ఆసుమావంకాలాకు రు. 2950/-లకు ఈ నెంబర్లు దావా చేసివున్నందున నోటీసు ఏమిత్తం 15-9-44 తేదికి వాయిదా వేయబడివున్నది. సీరు ఆక్షేపణ వున్నయెడల వాయిదారోజు ఉదయం 10 గంటలకు వకీలుద్వారాగాని స్వతహాగాగాని హాజరై తెలియుకోవలెను. లేనియెడల మీపరోక్షమందు విమర్శించి తీర్మానించబడునని రూపీగా తెలుపడమైనది.

కావలి 17.8.44 } పసుమర్తి సత్యనారాయణ బి.ఎ బి.ఎల్ వాది వకీలు

ఒకరోజు రాజు

(తెలుగు)

★

ప్రజ్ఞావంతులయిన నటుల
ప్రతిభను వెదజల్లు చిత్రము

● ఆంధ్రదేశంలోని అన్ని కేంద్రాల్లో ●
విడుదల

15—9—44.

చిత్రజగత్

మాయాలోకం 4 వేది ప్రారంభోత్సవ విజయ గీతాలు. సారథి బ్రహ్మాండమైన 'టీపార్టీ' యిచ్చారు, మ్యాజెస్టిక్‌లో. మేళ తాళాలతో కమ్లాంబను సత్కరించి, పూల మాలాలంకృతయైన కమలను అతిథి అభ్యాగతులకు పరిచయ మొనర్చారు. బంధు, మిత్ర, పరివార, తారా సందోహాదివర్గములకు రాత్రి వేళైన విందిచ్చారు.

'మాయాలోకం' అంటే కాంభోజరాజు అంటువే చిత్రంపేరు పాపులర్‌గా వుంటుందేమో?

• • •

వాహినీవారి గబ్బిలప్రోత మాంబళంలో విశ్రాంతించి ఆగ్రహార్‌పేట ఆవలవరకూ పాకింది. రామయ్యగంతులు అటూ యిటూ మెరుపుతీగెలాగ పాకిపోతున్నాయి. ఒకవైపు ప్రతిభతో కూడిన గగన సౌదామినీ తాండవ నృత్యాలాపన, మరొకవైపు స్వర్ణసీమ వాసుల కానందమిచ్చే దానుకిరణ జయ ప్రసార వైలక్షణ్యత "ధింధిమికిటధిం"........

• • •

'తాశీల్‌దార్' ఆంధ్రదేశ ప్రయాణభేరి ఢంకార నినాదముల వల్లనేటిప్రారంభమైంది. ఈ సంవత్సరం తెలుగు చిత్రాల్లో ప్రథమ విజయం తాశీల్‌దారుదే.

• • •

"తంకన్, టాండన్ల దర్శకత్వం(ట)"వాల్మీకి" చౌకబేరాల్లోవచ్చిన మహర్షి ఎట్లా రామాయణం వ్రాస్తాడో చూడవలసివుంటుంది. సరస్వతివాక్కు గాలట్టి వర్ణాలేదు. మణిపూసలాగ మెరుగుపెట్టే పెద్దలుంటారుగా?

• • •

నిత్యకోటులకాల ఏలినవారి పార్లింగటలీల అతి ముదావహము గదా? కీ పృథు శిరోభాగమున కొంత కాలవిలంబము.

• • •

రేణుకలో అరవ తెలుగు ముద్దుపలుకులు, తురక తెలుగు చిలుక పలుకులు, మేళవించి, రాగరసమున ప్రవహించి, త్యాగయ్య మాటల్లో కలిసి, నాగయ్య పాటల్లో పొలసి, యుద్ధవల్ల విరివిపోతూ బస్సు స్టాపింగ్‌వద్ద ప్రజల్ని పరవశుల్ని చేస్తున్నాయట.

• • •

ఈవారం చిత్ర విచిత్రాలు.

షెక్స్పియర్నందరికన్నా యెక్కువకీర్తి పొందే ఒక తమిళ షెక్స్పియరు "తీతాయిచేవు సరిగ్గా, మొత్తో" అని సభలో వాపోయాడట.

ఒక ప్రొడ్యూసర్ అంతర్జాతీయమానం నిలువెల్లా ఒలకబోసుకుంటూ, అరవ తాదేదారు చేతిలో కీలు బొమ్మయి అడ్డా "అదేమయ్యా" అంటె, "దీని కంతావుంది, బ్యాక్‌గ్రౌండ్" అన్నాట్ట. ఏమిటో ఆ 'B' Ground??

ఒకతార "నాకే సినిమా యాక్టింగ్ వద్దు మొర్రో లక్ష్మిలాగ కాపరంచేసుకుంటాను. సంసారపక్షంగా వుంటాను." అని గోల పెడ్తావుంటే నాగుపాములాగ పట్టుకుని భర్త బలవంతంగా తెరకెక్కిస్తున్నాడు (ట)

• • •

ఒక తమిళ సోదరుడు, తెలుగు ప్రొడ్యూసరుని దబాయించి పోతానంటే వద్దని ఆ ఆంధ్రాభిమాని అరవ సోదరుని పట్టుకు వ్రేలాడాడట. ఈ తమిళ జనమజూచే "ఎందరో మహానుభావులు- అందరికి వందనంబు"లని కీర్తించాడు త్యాగరాజు.

• • •

ఒక పెద్దమనిషి-"స్వానుభవమున చెప్పుచున్నాను వినుడు: "పచ్చి బ్రతికినవాడు, ఫిల్ము తాల్చి పెళ్లాడి సుఖపడినవాడు, మద్యపైన పడుచుయందున- లేదు-లేదు- వైవంబులేదు" అని గొంతెత్తి పాను గల్లా పార్కులో పాడాడు. (ట)

• • •

"ఒక గాయనీమణి" దర్శకునివద్దకుపోయి రావలసిన జీతంకంటే కొంచెం ఎక్కువగానే డబ్బు తీసుకుని "అదేమంటే" "ఇంటికొచ్చిచెల్లెలు చూడ కోగూడదా ఏమి" అని జవాబిచ్చిందట.

• • •

ఒక కెమేరామ్యాన్, ఒక సౌండ్‌రికార్డిస్టు, ఎక్‌స్ట్రా సంపకాల విషయంలో తగువులాడుకుని, యీ కీచులాటలో సెట్‌మీద తియ్యవలసిన సీను ధ్వంసంచేశారని దర్శకుడు గోలపెడ్తే. అది విని ప్రొడ్యూసరు కాకువేసుకుని ఆ ఎక్‌స్ట్రాల యిళ్లకు పరుగెత్తారు. (ట)

—"టార్చి"

మెడ్రాస్ వి. పి. హాలు "శివాజీ"

వైన్ అప్పువారి యాజమాన్యమున ప్రదర్శింపబడిన నాటకమిది. కొప్పరపువారి "రోషనార"ను పేరుమార్చి "దుర్గావతి" అనే నామంతో ప్రదర్శించారు. నటులంతా వున్నత విద్యార్థులు. దుర్గావతి పాత్ర శ్రీమతి కమలాదేవి ధరించింది. పాటలు పాడేశింది. వచనం సరిగ్గా అనేసింది. కాని యింకా రిహార్సిల్స్‌వుంటి, తగిన డైరెక్షన్‌వుంటే ఇంకా బాగా రాణించివుండేది. చంద్రబాబు "శివాజీ" మేకప్ సరిగ్గాలేదు. ఆ విగ్రహంకు సరియైన మేకప్‌యిస్తే చాలా బాగుండేది. పద్యాలు పాడటం అనవసరం. రామశింహుడు వేసినాయన పద్యంపాడటంలో, రంగస్థల జ్ఞానమే నటించి, రసాభాసం చేశాడు. రామోజీ అంతే. రజాక్ దావూదుల సీను ఒక మాదిరిగా బాగుంది. ఔరంగజేబు వేసినాయన ఆ పాత్రకు పనికిరాడు. నటులెవ్వరూ పాత్రధారణ విషయమై, ప్రవేశనిష్క్రమణల విషయమై, హావభావ ప్రకటన విషయమై, ఏమాత్రం శ్రద్ధతీసుకున్నట్లు కనబడరు. షైట్సు బాట్లతో కొందరు, బాటామూలతో కొందరు తయారయ్యారు. సీనుల అరేంజిమెంట్లు, దుస్తులు, లైట్లు బాగావున్నాయి.

మొత్తంమీద నాటకం ఉన్నత విద్యార్థులు ప్రదర్శించేరంటే నమ్మడానికి వీలులేకుండావుంది. వైన్ అప్పువారికొక మచ్చయేబడి. అభినందించిన పూలమాలాలంకృతులు అర్భకులు తమ తెలివితక్కువను వెల్లడించుకున్నారు. —"చూచిన వ్యక్తి."

యుద్ధం

[మొదటిపేజీ తరువ]

ఈ రెండు పట్టణాలమధ్య రైల్వేలైను మిత్రులకు పరాలకు బాగా భద్రపరింది ఉత్తరబర్మాలో.

జపాను నరిగర్జనీద ఆయుగ పెట్టకుండానే, జపాన్ను లొంగదీయగలమని పసిఫిక్ నౌకాదళాధిపతి అడ్మిరల్ నీమిట్జ్ అంటున్నాడు. ఇటీవల అధ్యక్షుడు రూజ్‌వెల్టు హవాయిదీవులకు వెళ్లివచ్చి జపానుపై పెద్దపెట్టు యుద్ధరంగ ప్రారంభించినట్లుగానే మాట్లాడాడు. చిన్నంతాబట్టి ఫిలిప్పయిను, అల్యూషియను. మున్నగు జపానాపరివృత దీవులన్నింటినీ ఆక్రమించుకొని, చైనా, బర్మాలనుండి జపాన్ను తరుమగొట్టి, జపాను బాదగాన్నే మారుస్తారని, అవిధంగా లొంగదీస్తారని, అటు జర్మనీపతనం నైతికంగా ఇటు జపానుపతనానికి దోహదమగునని తలంపవచ్చు.

రష్యా, చైనాలకు; ఆస్ట్రేలియా, ఫిలిప్పయిన్లకు మార్గాలు అమెరికా తన క్రింద వుంచుకోవాలని కూడాపెట్టి అన్నాడు. యుద్ధానంతరం పసిఫిక్ దీవులకు అమెరికా దాస్యమన్నమాట: "అట్లయితే మావంతు ఇండియా, బర్మా, మలయా, సింగపూర్‌లు" అని ఇంగ్లండంటుంది. కాదనటానికి ఎవరుంటారు? రష్యా, చైనాలా? యుద్ధఫలితంగా అర్థికంగా అమెరికాపైనే ఆధారపడవలసినంతగా బలహీనపడిన ఆ దేశాలమాటను విజయోత్సాహ లెవరు వింటారు?

కాపునే పతితదేశాలకు స్వతంత్రంలేనిచో "మరొకమహాఘోర సంగ్రామం తప్పదు" అన్నాడు దూరదృష్టిగల రాజ్యకారుడు మహాత్మాజీ.

డైరెక్షను
వై. వి. రావు



తాసిల్దారు సంసారం సుఖంగా జరుగుతూవుండి.
కాని-
రజనమ్మగారు
అందులో ప్రవేశించినపిమ్మట ఏమైనది?
శ్రీ జగదీశ్ ఫిలిమ్సు వారి

కవి
బలిజేపల్లి



తాసిల్దార్ లో చూడండి.

బుకింగు విషయమై:
శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, కీల్పాకు, మదరాసు.
ది జయశంకర్ ఫిలిమ్సు కార్పొరేషను లిమిటెడ్, గాంధీనగర్, బెంగుళూరు.
ది దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్లు, హైదరాబాద్ అండ్ బెజవాడ.
} వారికి వ్రాయనగును.

Printer, Publisher, & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St., Nellore (81)